

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 10 మార్చి 2026 పేజీలు 8


## మధ్యాహ్న భోజన నాణ్యతపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ అమలు విధానంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ రోజు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ మధ్యాహ్న భోజన మార్గదర్శకాల ప్రకారం మెనూలో భాగంగా విద్యార్థులకు కిచిడీ, గుడ్డు, మిక్స్‌డ్ వెజిటేబుల్ క్రీ ఇవ్వాల్సి ఉంది. అయితే పాఠశాలలో ఈరోజు మాత్రం విద్యార్థులకు వైట్ రైస్, గుడ్డు, సాంబార్ మాత్రమే వడ్డిస్తున్నట్లు కలెక్టర్ గమనించారు. నిర్ణయించిన కామన్ డైట్ మెనూను ఎందుకు పాటించలేదని పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ప్రశ్నించారు. అదేవిధంగా విద్యార్థులకు వడ్డించిన అన్నం, సాంబార్ నాణ్యత సరిగా లేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అన్నం సరిగా వండకపోవడం, సాంబార్ పసుపు నీళ్ల లాగా నాణ్యత కూడా బాగోలేదని గుర్తించిన కలెక్టర్ పాఠశాల హెడ్‌మాస్టర్ భాస్కర్ రెడ్డి మరియు వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ పిల్లలకు ఇలాగే భోజనం పెడుతున్నారా? అన్నం ఎలా ఉంటుందో కూడా తెలియదా? అంటూ ఉపాధ్యాయులను కలెక్టర్ మందలించారు.



జిల్లాలోని తను అనేక పాఠశాలల్లో తాను మధ్యాహ్న భోజనం చేసి పరిశీలించినప్పటికీ, ఇంత నాసిరకం భోజనం ఎక్కడా తినలేదని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కానీ ఇలాంటి నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఎందుకు మిమ్మల్ని విధుల నుండి సస్పెండ్ చేయరాదని కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయురాలని ప్రశ్నించారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందేలా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రోజువారీ కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని, మధ్యాహ్న భోజన వంట ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించాలని హెడ్‌మాస్టర్‌కు ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల హెడ్‌మాస్టర్ భాస్కర్ రెడ్డి మరియు ఫుడ్ చెకింగ్ టీచర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ కు ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన మరియు పౌష్టికాహారం అందేలా అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అమలయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ...., పదవ తరగతి పరీక్షలకు కేవలం నాలుగు రోజుల సమయం మాత్రమే ఉందని ఈ నెల రోజులు సమయాన్ని వృధా చేయకుండా ప్రతి పరీక్షకు భయం లేకుండా హాజరై మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ విద్యా సంవత్సరం 128 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివరించారు. పదో తరగతి విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల మార్కులను ఇప్పటివరకు ఎందుకు అందించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదాం రమేష్, నాగర్ కర్నూల్ ఆర్డిఓ సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కోస్గి అభివృద్ధికి కలిసికట్టుగా పాటుపడదాం...




**కోస్గి సూర్య.న్యూస్:** కోస్గి సమగ్ర అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పాటుపడుదామని కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ అన్నారు.సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి శివాజీ చౌరస్తా వరకు మున్సిపల్ సిబ్బంది,స్థానిక యువత తో కలిసి 5కే రన్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోస్గి పట్టణ పరిశుభ్రతత కోసం అందరం కలిసి కృషి చేయాలని కోరారు.ప్రజాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.పట్టణంలో ఎక్కడ చెత్త,మురికి నిల్వలు లేకుండా మున్సిపల్ సిబ్బంది,అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో కమిషనర్ నాగరాజు,వైస్ చైర్ పర్సన్ చింతల సరితా, కౌన్సిలర్లు మేకల రాజేష్, భానునాయక్,మాస్టర్ శ్రీనివాస్,నాయకులు బాలరాజు, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీ లో పరిశుభ్రత కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్
- భూత్పూర్ కె.జి.బి.వి తనిఖీ





**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా భూత్పూర్ మున్సిపాలిటీ పర్యటించి పరిశుభ్రత కార్యక్రమాలు పరిశీలించారు. మున్సిపాలిటీలో పంచవటి హోటల్ ,కె.జి.బి.వి సందర్శించి చెత్త సేకరణ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజుశ్రీ తడి,పొడి చెత్త వేరు చేయాలని, తెలిపారు. అనంతరం కె.జి.బి.వి ని సందర్శించారు. విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వంట శాలను పరిశీలించారు. మధ్యాహ్నం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. అన్నం మెత్తగా ఉండడం గమనించి వంట శాల లో వండే కుక్ లకు వంట సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పదవ తరగతి వెళ్ళారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శు భ్రంగా ఉంచాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా ఆరా తీశారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఆందోళన చెందకుండా బాగా చదివి పరీక్షలు మంచిగా రాయాలని అన్నారు. ఏ సబ్జెక్టు లోనైనా విద్యార్థినులకు సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.పరీక్షల్లో మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. రాష్ట్రీయ బాల్ స్వాస్త్ కార్యక్రమం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం కలెక్టర్ గమనించారు. కె.జి.బి.వి లో మొత్తం 270 మంది విద్యార్థిని లు ఉన్నారని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. రోజు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తారని వైద్య శాఖ అధికారులను తెలుసుకున్నారు. రోజు 70 మందికి నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థిని లకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థిని ల హిమోగ్లోబిన్ పరీక్ష లో వారి స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు.హిమోగ్లోబిన్ తగ్గితే బలహీనత, నీరసం వస్తుందని, హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న వారు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

## పాత పద్ధతిలోనే రైతులకు యూరియా సరఫరా చేయాలి
## యూరియా కోసం సెల్ ఫోన్లో కుస్తీ పడుతున్న రైతులు



**చారకొండ, సూర్య న్యూస్:** యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయానికి 300 ల బస్తాల యూరియా వచ్చింది. దీంతో వ్యవసాయ అధికారులు ఉదయం 11 గంటలకు ఆన్ లైన్ లో పెట్టడంతో బుకింగ్ చేసుకోవడానికి రైతులు ఉదయం 10 గంటలకే పీఏసీఎస్ కార్యాలయం వద్దకు వచ్చారు. 11 గంటలకు ఆన్ లైన్ స్టార్ట్ కావడంతో రైతులు తమ సెల్ ఫోన్ లో యూరియా కోసం ఆన్ లైన్ చేసుకుంటున్న 30 సెకండ్లలోపే 300 బస్తాల యూరియా రైతులు బుక్ చేసుకున్నట్లు చూపించడంతో ఏమి చేయలేక వెనుదిరిగారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం పాత పద్ధతిలోనే రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. యూరియా సకాలంలో దొరకకపోవడంతో తాము సాగు చేసిన పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత పద్ధతిలో నే యూరియా సరఫరా చేయాలని రైతులు కోరారు.

## పీఎం స్వ నీది పథకానికి వటవ ర్ల పల్లి గ్రామం ఎంపిక.



**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల పరిధిల లోని వటవలర పల్లి గ్రామం ప్రధానమంత్రి స్వ నిధి పథకం కింద ఎంపికైనట్లు అమ్రాబాద్ ఎంపీడీవో లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 24 గ్రామాలు ప్రభుత్వం ఎంపిక చేయగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ గ్రామం ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామంలో ఉన్న చిరు వ్యాపారులకు వ్యాపారం చేసుకోవడం కోసం చేయూతనందించేందుకు పదివేల నుండి పదిహేను వేల వరకు రుణ సౌకర్యం కల్పిస్తుందని సంవత్సరం లోపు తీసుకున్న రుణము తిరిగి చెల్లిస్తే అదనంగా రుణమిస్తుందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిస్తే బ్యాంకుకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంగళవారం నాడు గ్రామానికి వెళ్లి లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని ఎంపీడీవో లింగయ్య అన్నారు.

## 5 కే రన్ నిర్వహణ



మహబూబ్ నగర్ సూర్య న్యూస్ : 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో సోమవారం ఉదయం 7 గంటలకు 5 కే రన్ స్టేడియం నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. 50,60,24,8,56 డివిజన్లలో శానిటేషన్ పనులును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ,డిప్యూటీ మేయర్ ,కార్పొరేటర్స్, పోలీస్ సిబ్బంది, కాలేజీ స్టూడెంట్స్, ఆఫీస్ సిబ్బంది, ఎన్ సి సి స్టూడెంట్స్ , సీనియర్ సిటిజెన్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల ఇంచార్జ్ ఎంపీడీవో రేవతు రెడ్డి



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల నూతనంగా ఇంచార్జ్ ఎంపీడీవోగా రేవతు రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం కార్యాలయ సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది తమ విధులు, మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. ఇదివరకు పనిచేస్తున్న ఎంపీడీవో వరుణ్ తేజ 45 రోజులపాటు శిక్షణ కోసం వెళ్లిన నేపథ్యంలో, ఇంచార్జ్ ఎంపీడీవోగా రేవతు రెడ్డి బాధ్యతలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా కొనసాగేందుకు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని రేవతు రెడ్డి సూచించారు.

## ఘనంగా మలక్ షా ఉర్సు ఉత్సవాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పోమాల మలక్ షా దర్గా ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంధాన్ని ఊరేగించారు. నూతన చాదర్లు,దట్టీలు,గంధం,పూలతో దర్గాను అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితనరేష్, గ్రామ పెద్దలు, దర్గా పూజారి మునీఫ్, తాహేర్, సాబేర్, హపీజ్, రఫీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ
## పోస్టర్ ఆవిష్కరించిన వీసీ



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం 17 ,18 తేదీలలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ సంప్రదించిన గోడప పత్రికలను పీయూ విసి జిఎన్ శ్రీనివాస్, రిజిస్టర్ రమేష్ బాబు ఆహ్వాన సంఘం అధ్యక్షులు జె పి ఎన్ సిఈ కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్ అధ్యక్షుడు,డాక్టర్ సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండి డాక్టర్ మధుసూదన్ రెడ్డి,చీఫ్ ప్యాట్రాన్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కన్వెన్షన్ కు పాలమూరు యూనివర్సిటీ వేదిక కావడం మంచి పరిణామం అని ఈ కన్వెన్షన్ లో విశ్వవిద్యాలయాల మరియు విద్యార్థులకు మేలు చేకూరే అనేక రకాల చర్చలు చేయాలని తద్వారా విద్యారంగా పరిరక్షణకు అందరికీ విద్యా అందించే దానికోసం, విద్యార్థి హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, రాజేష్ యాదవ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు శేఖర్,సాయి అభినయ్, అనుష జయంతి అనూష,వర్షిక ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్ష కార్యదర్శులు జస్వంత్ రెడ్డి, మాణిక్ నాయకులు ఆదిత్య,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులను పర్మనెంట్ చేయాలి
## టీఎస్ యుటి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు



**మిడ్జిల్ సూర్యా న్యూస్ :** కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను పర్మనెంట్ చేయాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ నరసింహులు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని,సమ్మె కాలానికి వేతనాలు మంజూరు చేయాలని, ఉద్యోగస్తులందరికీ హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి కవిత, ఉపాధ్యాయులు అజిత, శిరీష, ధనలక్ష్మి, విజయలక్ష్మి, చంద్రకళ, శ్యామల కుమారి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**గోపాల్ పేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలో ఈనాడు విలేఖరి జయచంద్రుడు తల్లి అనసూయమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన గంగాపురి కరుణాకర్ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు పానుగంటి చంద్రయ్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు ప్రవీణ్ కుమార్ మృతి చెందాడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి కల్పించారు ఆయన వెంట శ్రీధర్ పార్టీ అధ్యక్షుడు బాలరాజు చిట్యాల రాము వన్యం నాయక్ మతిన్ శివ ఎద్దుల గోపాల్ నాగరాజు మూర్తి బుద్ధారం సర్పంచ్ శేఖర్ గౌడ్ హర్య నాయక్ టిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్ ఉపసర్పంచ్ శివ మాజీ సర్పంచ్ సాంపుల నాయక్ శేఖర్ గౌడ్ తదితరులున్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులుగా గుండ్రాతి నరసింహ గౌడ్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పాఠశాలలో పనిచేస్తున్న జి నరసింహా గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న జిహెచ్ఎం విష్ణువర్ధన్ రావు డిప్యూటేషన్ పై అమరచింత జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాలకు వెళ్లారు. దీంతో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టును అదే పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న జి నరసింహా గౌడ్ కు బాధ్యతలు తీసుకోవాలని విద్యాశాఖ జిల్లా అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో సోమవారం బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా విద్యాధికారి. అబ్దుల్ ఘని పెబ్బేరు ఎంఈఓ జయరాములు.కు నరసింహ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు

## దోమల నివారణకు కొత్త ఫాగింగ్ మిషన్లు కొనుగోలు
## ఎంపీడీవో, లక్ష్మీ నరసింహ





**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** గ్రామాలలో దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని దోమల నివారణకు గాను మండలంలోని ఐదు గ్రామాలకు ఐదు ఫాగింగ్ మిషన్లను కొనుగోలు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మి నరసింహులు తెలిపారు. దమగ్నాపూర్, పర్దీపూర్, ఎ దలాపూర్ ,మద్దూర్, కురుమూర్తి గ్రామాలకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఈ ఫాగింగ్ మిషన్లను కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క ఫాగింగ్ మిషన్ రూ.53 వేల రూపాయలకు కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఫాగింగ్ మిషన్ లను ఆయా గ్రామాల సర్పంచుల తోపాటు పంచాయతీ కార్యదర్శులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మహిళలు విద్య,వైద్యం, క్రీడలు, ఆర్థికం, రాజకీయాలు వంటి అన్ని రంగాలలో రాణించాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఎంపీడీవో కార్యాలయంలో,మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులుగా, ఎన్ఆర్ఈజీఎస్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కేవలం గృహిణులుగా కాకుండా,ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రూనాయక్,ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ గోవింద్ రెడ్డి,ఏపీవో జ్యోతి,ఈసీ నరసింహ చారి,సీనియర్ అసిస్టెంట్ వనజ కుమారి,దివ్య,పంచాయతీ కార్యదర్శులు కల్పన, శ్రీలత, శ్వేత, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం విజయవంతం



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో సోమవారం మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఆత్మకూరు జూరాల గ్రామం కృష్ణానది మీదిగా గద్వాలకు హై లెవెల్ బ్రిడ్జి విషయంలో ఆమె చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలు బందుకు పూర్తి మద్దతును ఇచ్చాయి. బందు పాటించాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మాట్లాడుతూ.. బిజెపి నీకే అరుణ ద్వంద వైఖరి విడాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి రాజేష్ మాట్లాడుతూ.. ఆత్మకూరు సమీపంలోనే హై లెవెల్ బిరుదు నిర్మించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాష్ట్ర మంత్రి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గం నిర్మింప చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, తులసిరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆత్మకూరు పట్టణ వ్యాపారస్తులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని బోడోల్ల బందన్న మృతి చెందడంతో ఆ కుటుంబానికి సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అనంతరం మండల కేంద్రంలోని ఈనాడు విలేఖరి జయచంద్రుడు తల్లి అనసూయమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు టౌన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ తదితరులున్నారు.

## గౌరెడ్డిపల్లి లో పారిశుద్ధ్య పనులు.

## సర్పంచ్ జిల్కరిశిరీష

**తెలకపల్లి సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజు లో ప్రణాళిక )లో బాగంగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి లో సోమవారం గ్రామ సర్పంచ్ జిల్కరి శిరీష ఈశ్వర్



అధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో విద్యార్థులు ఆటలు ఆడులాకోవడనికి ఇబ్బంది కారంగా ఘన వ్యర్థాలు మట్టి దిబ్బల ను పిచ్చి మొక్కలను తొలిగించి కూలీలతో మైదానంలో పేరుకుపోయిన చెత్త ను మొత్తం తొలిగించారు ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యులు కొమ్ముల కృష్ణయ్య గడ్డం లక్ష్మణ్. యం నరేందర్ రెడ్డి. మాజీ వార్డు సభ్యులు సంగిశెట్టి కర్ణాకర్ గ్రామ పెద్దలు చిట్టగొండ మల్లేష్ .గడ్డం రామకృష్ణ. అతినారపు పర్వతాలు. అతినారపు మల్లయ్య. రేకులు శేఖర్ పుల్జాల శ్రీను గ్రామ గాజుల భీమయ్య పంచాయతీ కార్యదర్శి వీరాస్వామి పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీరేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**తెలకపల్లి సూర్య న్యూస్ :** శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు మండల కేంద్రమైన తెలకపల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు గత ఐదు రోజులుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి ఆలయంలో మారుపాకుల కౌండిన్య గౌడ కులస్తులు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం దేవాలయం నుండి ఈదమ్మ గుడి వరకు ఈదమ్మ బోనంతో ఊరేగింపు గా ఘనంగా తరలి వెళ్లారు అనంతరం. దేవాలయం నుండి బొడ్రాయి వరకు అమ్మవారి



కుండలతోతో ఊరేగింపుగా మహిళలు , భక్తులుపెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఎల్లమ్మ తల్లిని గంగాకు తీసుకెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు ఘన సన్మానం

## బిజెపి టౌన్ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్

**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలానికి నూతన తాసిల్దార్ సత్యనారాయణ రెడ్డి నీ .భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,



ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. క్రాంతి కుమార్ నాయుడు మాట్లాడుతూ. తాసిల్దార్ ఆఫీసుకు ప్రజలు వస్తే వారి సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కారం తరగతిన పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొగిలి రాఘవేంద్ర గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కంచె ఆంజనేయులు, కిసాన్ మోర్చా నాయకులు కాశిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్వాల సర్వేశ్వర్ గౌడ్ , మండల మాజీ అధ్యక్షులు భగవంత్ యాదవ్, బి జె వై ఎం. పట్టణ అధ్యక్షులు గోనెల అరవింద్, ఓ బి సి.మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రసాద్ బాబు, ఎస్టి మోర్చ పట్టణ అధ్యక్షులు ఎం రాములు, తిరుపతి. గంధం శివ, గోవింద్ నాయుడు. మరియు పట్టణ, రూరల్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు ఘన సన్మానం : సుగూరు సర్పంచ్ యాదమ్మ

**పెబ్బేరు సూర్య న్యూస్ :** మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని పెబ్బేరు మండలం



సూగూరు గ్రామంలో పని చేసే మహిళా ఉద్యోగులను సోమవారం రైతువేదికలో సర్పంచ్ యాదమ్మ పరశురాయ్ శాలువలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ యాదమ్మ మాట్లాడుతూ స్త్రీ శక్తి స్వస్తికి మూలమైన ఆదిపరాశక్తి ఆట బొమ్మ కాదు ఆరాధన దేవతా మూర్తి అని గుర్తు చేశారు.మహిళలను. ప్రతి ఒక్కరు గౌరవించాలి. అని ఆమె తెలిపారు.సన్మానం కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు, ఆశ వర్కర్స్, టీచర్లు, బ్యాంకు ఉద్యోగి, గ్రామ రెవిన్యూ ఉద్యోగి, మహిళా సమాఖ్య వారు, మహిళా వార్డ్ మెంబర్ల, గ్రామ పరిశుద్ధ కార్మికురాలు, వారందరికీ సర్పంచ్ యాదమ్మ పరశురామ్ చేతుల మీదుగా సన్మానం చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులు సర్పంచ్ యాదమ్మను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మరియు ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ తదితరులు.పాల్గొన్నారు.

## సత్వర వ్యాధి నిర్ధారణే క్షయవ్యాధి నివారణకు అసలైన చికిత్స

**- డాక్టర్ జయచంద్ర ప్రసాద్**

**- క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం విజయవంతం**



**లింగాల, సూర్య న్యూస్ :** క్షయవ్యాధిని సత్వరమే నిర్ధారణ చేసుకుంటే అదే నివారణకు మార్గం అవుతుందని డాక్టర్ జయచంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం అవుసలికుంట గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి రవికుమార్ నాయక్ ఆదేశాలు,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు సూచనల మేరకు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జయచంద్ర ప్రసాద్ నేతృత్వంలో ఎస్బిఐ ఫౌండేషన్ భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని సర్పంచ్ కోడావత్ మంగమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ జయచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గు, చాతిలో నొప్పి, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. 150 మందికి పరీక్షలు నిర్వహించి ఎక్సరేలు తీయగా పదిమంది క్షయ వ్యాధి అనుమానితు లుగా గుర్తించి వ్యాధి నిర్ధారణ కొరకు తేమడ పరీక్ష శాంపిలును సేకరించి నాగర్ కర్నూల్ సిబి నాట్ ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు.ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు వెల్లడించారు. క్షయ వ్యాధినిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తు న్నట్లు తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి క్షయ తొందరగా వ్యాపిస్తుందని అన్నారు.పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమమని సూచించారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ, డిప్యూటీ సర్పంచ్ చాపల మదు,క్షయ పర్యవేక్షకులు ఎండి ఆరిఫ్ ఖాన్,పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య,వార్డు సభ్యులు శాంతి, గౌతమ్ కుమార్, మషన్న,ఫీల్డ్ అసిస్టెంట్ జి మల్లేష్, కోడావత్ స్వామి, సింగల్ విండో మాజి చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఎంఎల్ హెచ్ పి లు శిరీష, మానస, సూపర్వైజర్ లక్ష్మమ్మ ,హెల్త్ అసిస్టెంట్లు మల్లేష్, రామచందర్,ల్యాబ్ టెక్నీషియన్ హథీరాం, ఆశా కార్యకర్తలు, పీహెచ్ఎఫ్ఐటి టీం సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ పథకం

**- లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



అచ్చంపేట సూర్య న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, ప్రజాప్రతినిధులు ,నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ మహబూబ్ నగర వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో విశ్రాంత నేత్రాధికారి సిహెచ్. గణేష్ 80 మంది కంటి రోగులను పరీక్షించి 45మందిని కంటి శుక్లాల ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి వారిని ప్రత్యేక అంబులెన్స్ లో కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి కంటి శుక్లముల ఆపరేషన్ నిమిత్తమై పంపినారు. వీరికి అక్కడ ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ తర్వాత బుధవారం అనగా 11 /3 /2026 నాడు అచ్చంపేట లో వదిలిపెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో అచ్చంపేట డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ బిక్కులాల్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.



**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల పరిధిలోని బి కే ఉప్పునుంతల గ్రామంలో ఆర్ డి టి. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దేశవత్ లలిత. ముఖ్య అతిథిగా హాజరైనారు. . మహిళలకు సమాన హక్కులు కావాలని ఎంతో పోరాటం చేయగా ఆ పోరాట ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అందులో భాగంగా ఆర్ డి టి సమక్షంలో ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలు. మహిళా ల సమస్యలు. మహిళా సాధికారత. పై ర్యాలీ నిర్వహించి మహిళలకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశవత్ లలిత. ఉప సర్పంచ్ ఎండి గౌస్. ఆర్ డి టి లీడర్ లు లింగయ్య. ఈదమ్మ. లక్ష్మయ్య. ఆర్డిటి కమ్యూనిటీ ఆర్గనైజర్ చెన్నకేశవులు. ఆశా వర్కర్ ఈదమ్మ. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు**





**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. సోమవారం పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూబ్లీ నగర్ కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో సుందరీకరణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళితో కలిసి చేపట్టారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లోగో తో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం మూడో సారి ప్రజల్లోకి వెళుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు గ్రామ సభల నిర్వహణకు మరోమారు సిద్ధమవుతోందని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ మురళి, మేనేజర్ రమేష్ నాయక్, కౌన్సిలర్లు తగరం శీను, సొమ్లా, నేతలు చంద్రమోహన్, వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి..
### అదనపు కలెక్టర్ కిమ్యు నాయక్..



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అందరూ పరిసరాల పరిశుభ్రత పై పనిచేయాలని సూచించారు. అంతేకాకుండా ఆయా కార్యాలయాల్లో ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ ఫైల్స్ ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్న మహిళలు..
### అదనపు కలెక్టర్ కిమ్యు నాయక్..
### ఐ డి ఓ సి లో మహిళా అధికారులకు ఘనంగా సన్మానం..



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా అధికారులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో మహిళా అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, డీఆర్డీఓ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఏఓ భాను ప్రకాష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ డే సందర్భంగా మహిళలకు సైబర్ భద్రతపై అవగాహన ప్రత్యేక డ్రైవ్ - సైబర్ నేరాలపై జాగ్రత్తలు వివరించిన పోలీసులు





**గద్వాల్ సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహించి మహిళలకు సైబర్ భద్రతపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లింగ్, ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లు, మ్యాట్రిమోనీ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాల గురించి వివరించి వాటి నుండి ఎలా జాగ్రత్తపడాలో తెలియజేశారు. అలాగే సైబర్ నేరాలు జరిగిన వెంటనే స్పందించడం ఎంతో ముఖ్యమని తెలియజేస్తూ గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో వివిధ పోలీస్ స్టేషన్ ఎస్సైలు, సైబర్ వారియర్స్, డి4సి సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, విద్యార్థినులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండల విద్యా వనరుల కేంద్రం చిన్న చింత కుంట టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 3-దశలో పోరాటం లో భాగంగా సమగ్ర శిక్ష సిబ్బంది నల్ల రిబ్బన్ లతో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వేతనాలు చెల్లించడంతో పాటు గత సంవత్సరం 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్సీ చిన్న చింత కుంట మరియు కేజీబీవీ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతంలో పీసీసీ అధ్యక్షుడు ఉన్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మీ సమస్యలను చాయ్ తాగేలోపల పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీలను నెరవేర్చాలని సమ్మె సమయంలో చేసిన డిమాండ్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిష్కరిస్తారని హామీ ఇచ్చి ఇంత వరకు నేర వేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో నిర్వహించిన 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చింత కుంట కేజీబీవీ మరియు సమగ్ర శిక్ష సిబ్బంది నిరసన కార్యక్రమంలో ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ కవిత, డేటా ఎంట్రీ ఆపరేటర్ మజహార్ అలీ , క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ విజయ సింహ, ప్రవీణ్ కుమార్, ఐ.ఈ ఆర్ పి ప్రసన్న కుమారి మెసెంజర్ రాజు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ నర్సిములు మరియు కవిత కేజీబీవీ సిబంది ఎస్ ఓ హేమ లత సి ఆర్ టి లు రాజేశ్వరి, లక్ష్మి దేవి, పీఏటి మమత సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చెయ్యకపోతే ఉద్యమిస్తాం.
### తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** రైతు భరోసా నిధులు మరియు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చింతల ఆంజనేయులు అధ్యక్షతన ఈ జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతు. డిసెంబర్ లోనే రైతు భరోసా నిధులను విడుదల చేయాల్సి ఉన్న ప్రభుత్వం ఊరించడం తప్ప రైతు భరోసా అమలు లో నిర్లక్ష్యం వ్యవహరించడం దారుణమని విమర్శించారు. అలాగే భూమి లేని పేదలకు ప్రతి యేటా 12000 నగదు ఇస్తమని కాంగ్రెస్ రెండు యేండ్ల పాలనలో కేవలం 6000వేలు మాత్రమే యిచ్చి ఇంకా 18000రూపాయలు ఇవ్వడం లేదని ప్రభుత్వతీరును దుయ్య బట్టారు. ఈ విదంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లు ప్రకటన లకే పరిమితం అయ్యాయని విమర్శించారు. మున్సిపాల్ ఎన్నికల కోడ్ ముగియా గానే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామనిచెప్పి తీరా కేబినెట్ ఎజెండా లోనే రైతు భరోసా ఊసే ఎత్త లేదని అన్నారు. కేంద్రం లోని బీజేపీ మహాత్మాగాంధీజాతీయ గ్రామీణ ఉపాధిచట్టం ను మర్చి వీబీజీ రాంజీ గా మార్చడంను విరమించు కోవాలని డీమాండ్ చేశారు. ఉపాధి లో ఏడాదికి 200రోజుల పనులు కల్పించాలని రోజు కూలి. పని జరిగే ప్రదేశం లో కనీస వసతులు ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ ముఖ్య నాయకులు ఎస్ మల్లేష్ నాగరాజు వర్ధశీ సైదులు భాస్కర్ బాలస్వామి శివ రాము పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుని సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి.





**దేవరకద్ర సూర్య న్యూస్ :** రాజ్యసభ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి,ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజల ఆకాంక్షలను పెద్దల సభలో సమర్థవంతంగా వినిపిస్తూ, తన అపార అనుభవంతో దేశాభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఆర్గనైజేషన్ సెక్రటరీ కే .అరవింద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి , కౌకుంట్ల మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, బూత్ పూర్ మున్సిపాలిటీ చైర్మన్ బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

## మా సొంత భూమిలో పంట సాగు చేయనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు



**గండీడ్ సూర్య న్యూస్:** జంగం రెడ్డిపల్లి గ్రామంలోని దేవుని చెరువు పరిధిలోని పట్టా భూమిలో వేసిన వరి పంటకు అదే పొలంలో తరతరాలుగా బోర్లు వేసి పంటను సాగు చేసుకుంటున్నాం కొందరు రాజకీయ నాయకులు కక్షపూరితంగా ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసి మోటార్ వైర్లు కట్ చేయించడం జరిగిందని, ఎండుతున్న వరి పంటలకు మా సొంత మోటార్ల ద్వారా నీటిని వాడుకోవడానికి అనుమతి ఇవ్వాలని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాకు వినతి పత్రం అందజేశారు. జంగం రెడ్డిపల్లి గ్రామంలోని దేవుని చెరువు ఎఫ్టీల్ పరిధిలో ఉన్న పట్ట భూములలో చెరువు నీళ్లు ఖాళీ అయిన తర్వాత వరి పంట సాగు చేసుకోవడం జరిగింది. పట్ట భూములలో 50 సంవత్సరాల క్రితం నుండి బోరు మోటార్ల ద్వారా పంటను సాగు చేసుకుని జీవిస్తున్నామని, కొందరు కక్షపూరితంగా తూమును పుడ్చివేసి చెరువులోని నీళ్లు కాలి కాకపోవడంతో మా పొలంలోని కొన్ని బోరు మోటర్లు నీటిలో ముంగిపోయాయి, తేలిన మా సొంత బోరు మోటర్లు నుంచి కూడా నీళ్లు వాడుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని మా బోరు మోటార్ల ద్వారా నీటిని వాడుకోవడానికి అనుమతి ఇవ్వడంతో పాటు,తూమును రిపేరు చేయించి మా సమస్యకు పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## మహిళను లైంగికంగా వేధించిన వ్యక్తిపై కేసు నమోదు
### - మహిళ ఇంటి వద్దకే చేరుకొని ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఎస్ ఐ : పి. రాజు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు మేరకు లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు దామరగిద్ద ఎస్సై పి.రాజు తెలిపారు.ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, కంసాన్పల్లి గ్రామానికి చెందిన మహిళను అదే గ్రామానికి చెందిన బొగ్గుల కనకప్ప గత రెండు సంవత్సరాలుగా వెంటపడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడు. ఎక్కడ కనిపించినా అసభ్యంగా మాట్లాడటం, లైంగికంగా వేధించడం ద్వారా ఆమెను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తేది 08-03-2026 ఉదయం సుమారు 7:00 గంటల సమయంలో ఇంటి వద్ద నుండి చెత్త వేయడానికి గ్రామ శివారులోని దొడ్డి వద్దకు వెళ్లినప్పుడు, అక్కడికి వచ్చిన కనకప్ప ఆమె చేతిని పట్టుకుని అసభ్యంగా ప్రవర్తిస్తూ చీర పట్టుకుని లాగినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. భయంతో అక్కడి నుంచి తప్పించుకుని ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తన భర్తకు వివరించగా అనంతరం భర్త ప్రశ్నించగా కూడా కనకప్ప బెదిరింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న దామరగిద్ద ఎస్సై రాజు బాధితురాలి ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి, నిందితుడిపై లైంగిక వేధింపులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## మదనాపురం తహసిల్దార్ ను సన్మానించిన అజ్జకొల్లు గ్రామ ప్రజా ప్రతినిధులు



**మదనాపురం సూర్య న్యూస్:** వనపర్తి జిల్లా మదనాపురం మండలానికి నూతనంగా వచ్చిన (తహసీల్దార్) రాజు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన అజ్జకొల్లు గ్రామ ప్రజా ప్రతినిధులు భాద్యతలు స్వీకరించిన తాసిల్దార్ రాజు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో సమస్య లు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తెలుగు సత్యం ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ సెక్రటరీ కృష్ణ వర్ధన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి , డీలర్ నర్సింహా, జనార్దన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి,రామన్ పాడు శ్రీధర్ రెడ్డి, తోకలి రవి, చికెన్ సత్తి, జూరాల రాములు, బ్రాహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్ పాడ్ గ్రామం లో కంటి పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వ డాక్టర్లు



**మదనపురం సూర్య న్యూస్ :** మదనాపురం మండలం రామన్ పాడు గ్రామంలో ప్రభుత్వ డాక్టర్లచే కంటి పరీక్షలు రామన్ పాడు గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ అఫ్రిన్ బేగం అంజద్ అలీ, ఉప సర్పంచ్ రాధా, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామస్తులకు ప్రభుత్వ డాక్టర్లు మరియు సంబంధించిన సిబ్బంది గ్రామపంచాయతీ నందు విచ్చేసిన ప్రజలకు షుగర్,బీపీ, చెక్ చేసి అనంతరం కంటి పరీక్షలు చేసి తగు సలహాలు సూచనలు ఇస్తూ ప్రతి మానవుడు ఆరునెలకు ఒకసారి శారీరక పరీక్షలు చేయించుకోవాలని కోరడం జరిగింది. ఈ యొక్క అవకాశాలు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అఫ్రిన్ బేగం అంజద్ అలీ కోరారు.

## కిష్టాపురంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం



**ఐజ సూర్య న్యూస్ :** వేసవి కాల శిబిరంలో భాగంగా పచ్చదనం, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎన్ఎస్-ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అధికారి రాఘవేంద్ర తెలిపారు. అయిజ మండలంలోని కిష్టాపురం గ్రామంలో శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం శ్రమదానం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలోని మురుగు కాలువలను శుభ్రపరిచి, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం మురుగు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి, రోడ్లపై పారుతున్న మురుగు కాలువల్లో మట్టి వేసి పూడ్చివేశారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిశుభ్రత పాటించడం అత్యవసరమని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నరేష్, పంచాయతీ సెక్రెటరీ తులసి, కె. రాముడు మరియు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ నిరుపేదలకు ఒక భరోసా జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన మడిగమోని అంజమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 38000 రూపాయలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్యమాను రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందించాడు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక బారోసగా మీ అందరికీ సాయపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లగొండి వీరన్న.పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. వార్డ్ మెంబర్ రాజేశ్వరి రఘు. గొల్ల మల్లేష్. బొంత రామకృష్ణ. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ వాణి పాఠశాలలో మహిళా మూర్తులకు సన్మానం ....



**మరికల్ సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరికల్ మండల కేంద్రంలో శ్రీ వాణి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఆయమ్మల మహిళా మణులకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటేశ్వర ప్రిన్సిపల్ వినీతమ్మ మాట్లాడుతూ భారతదేశం గొప్ప దేశంగా మహిళామూర్తులను గౌరవిస్తూ భారతమాత గోమాత గంగా మాత అని మహిళలకు ఉన్న గౌరవం గుర్తుచేసే విధంగా సనాతన ధర్మంలో మహిళలు గౌరవించడం ఆనవయిథీ అన్నారు.మహిళా మూర్తులు లేనిదే ఈ ప్రపంచం లేదు భూమాత కు ఉన్న సహనంతో ఇంటిని ఎల్లదీసే బాధ్యత తో ఉన్న మహిళలను ఈ ఒక్కరోజే కాకుండా మహిళను తల్లిగా చెలిగా భార్యగా మనకు సేవలందించే సహనం కలిగిన మహిళలను ప్రతిరోజు గౌరవించుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సన్మానం.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దకొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులకు శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావడం ఆనందకర విషయమని తెలిపారు. మహిళలు ధైర్యం, నిబద్ధతతో పని చేస్తూ కార్యాలయానికి మంచి పేరు తీసుకువస్తున్నారని ఆయన ప్రశంసించారు.నాయబ్ తహసిల్దార్ రమేష్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళల కృషిని గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు శివ, కృష్ణ, శివకుమార్, మండల సర్వేయర్ బాబు నాయక్, కార్యాలయ సిబ్బంది, మండల జిపిఓలు పాల్గొని మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా ఉద్యోగులను సన్మానించి వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేజీబీవీ, యు ఆర్ ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి - టిఎస్ యూటీఎఫ్



**పాలమూరు సూర్య న్యూస్:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు,పట్టణ గురుకులాల్లో, వివిధ విద్యా శాఖ కార్యాలయాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ అర్బన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎస్ హేమంత్ కుమార్ , కే చంద్రయ్య డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం మహబూబ్నగర్ పట్టణంలోని మైనార్టీ కేజీబీవీ లో భోజన విరామ సమయంలో ఆ సంఘం నాయకులు ఇతర ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దశాబ్దాలుగా అరకొర వేతనాలతో శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి జరిగిన చర్చల్లో అంగీకరించిన హామీలు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండలం బండ్రవల్లి గ్రామం నుండి బీజేపీ పార్టీ నుండి గెలుపొందిన సర్పంచ్ బత్తుల సుజాత భర్త వెంకటేష్ సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరితోపాటు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు భూపతి గౌడ్ రమేష్ గౌడ్, బలిజ శంకరయ్య, దండు శాంతప్ప, ఎస్ నారాయణ, వాకిటి కృష్ణయ్య, ఎరుకలి రాము, సాకలి మొగిలన్న, కోట్ల తిరుపతయ్య కె. శ్రీనివాసులు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జియంఆర్ అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జియంఆర్ పెద్ద ఎత్తున నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నచ్చి, అభివృద్ధిలో భాగ్యస్వాములు అవ్వాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి, మద్దూరు గ్రామసర్పంచ్, దామోదర్ రాజా రవికాంత్ రెడ్డి, వెంకటరెడ్డి, చిత్తూరు ఆంజనేయులు, కోట్ల ఎల్లప్ప పల్లె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డు ల అభివృద్ధికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.. గ్రామంలో అధికారుల ర్యాలీ పర్యవేక్షణ..





**దేవరకద్ర సూర్య న్యూస్:** అని వార్డుల అభివృద్ధికై నిరంతరంగా కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి,అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక పై 99 రోజుల కై అభివృద్ధి చేసేందుకై వార్డులో అధికారులు. సిబ్బందులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘం సభ్యులు. తదితరులు. పర్యటించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్. బాబు, కౌన్సిలర్ సభ్యులు, సీత నాయక్, శంకర్ నాయక్, సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోఫార్మా పత్రాల సాఫ్ట్వేర్ అభివృద్ధి అభినందనీయం-డి ఈ ఓ



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలలో విధులు నిర్వహించే సందర్భంలో సిఎస్ మరియు డివోలకు ఉపయోగకరమైన ప్రొఫార్మా పత్రాలను సులభంగా అందించే సాఫ్ట్వేర్ ను తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లా శాఖ రూపొందించింది. ఈ సాఫ్ట్వేర్ ను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సాఫ్ట్వేర్ ఉపయోగించి పరీక్షకు సంబంధించిన అన్ని రకాల పత్రాలను ఎటువంటి సమస్యలు లేకుండా సీఎస్ గాని డివో గాని పూర్తి చేసి సకాలంలో అధికారులకు అందజేసే అవకాశం ఉంటుంది. ఈ సాఫ్ట్వేర్ ని చూసి డీఈఓ జిల్లా పీఆర్టీయూ తెలంగాణ జిల్లా శాఖను అభినందిస్తూ ఇది చాలా వినూత్నమైన ఆలోచన అని అన్ని జిల్లాలకు ఆదర్శమని ఇలాంటి ఇంకా చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి సింగ్, ఏ. ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్, ఎస్ ఎల్ టీ ఎ అధ్యక్షుడు సురేంద్రనాథ్, బీటీఎఫ్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

## మాలలపై కక్ష సాధింపు తగదు

## - టీం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూమర్ల నిరంజన్




**పాలమూరు సూర్య న్యూస్:** మాలలపై కక్ష సాధింపు తగ్గదు అని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాల రాష్ట్ర ఉపాధ్యక్షులు దూమర్ల నిరంజన్ అన్నారు. ఒక వర్గానికి మాత్రమే కొమ్ము కాసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం సరైంది కాదన్నారు. సోమవారం టీం జిల్లా కార్యాలయంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రమాకాంత్ తో కలిసి మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ ను చట్టబద్ధం చేసినందుకు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడుతూ మాదిగల వైపు న్యాయం ఉన్నదనటం విచారకరమని, అన్నిరాష్ట్రాల కంటే నేనే ఎస్సి వర్గీకరణ చేశారని చెప్పడం దుర్మార్గమన్నారు.వాస్తవానికి 2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగ, మాదిగ ఉపకుల జనాభా 60 లక్షలు మాల, మాల ఉపకులాలు 30 లక్షలు అని జస్టిస్ షమిమ్ అక్తర్ నివేదిక తెలంగాణ ప్రభుత్వానికి అందచేశారని గుర్తు చేశారు.మాదిగల వైపు న్యాయం, ధర్మం ఉంటే,సుప్రీం కోర్టు గైడ్ లైన్ చాలా ఎందుకు పాటించలేదో ముఖ్య మంత్రి సమాధానం చెప్పాలన్నారు.గ్రూప్ -1,2, 3 పోస్టుల్లో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9 శాతం ఇచ్చి,మాల, మాల ఉపకులాలకు 5 శాతం ఇస్తూ ఎస్సి వర్గీకరణ చట్టం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక వర్గం వారికి అనుకూలంగా వ్యవహరించడం తగదని సూచించారు. సమావేశంలో జిల్లా ముఖ్య సలహాదారులు కృష్ణయ్య అధ్యక్షులు రమాకాంత్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై దాడికి నిరసన కార్యక్రమం




**ఆత్మకూరు /సూర్య న్యూస్:** అమెరికా ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా సిపిఐ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అమెరికా సామ్రాజ్య వాదం నశించాలని యుద్ధము వద్దు శాంతి ముద్దు అని యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాయని ముఖ్యంగా పేదలు ధరలు పెరిగి వాళ్ళ జీవన పరిస్థితులు అస్తవ్యస్తమవుతాయని కావున యుద్ధం వల్ల ప్రపంచ ప్రజలకు ఉందని తెలిపారు అదేవిధంగా అమెరికా సామ్రాజ్యవాదులు హాస్పిటల్స్ విద్యాలయాలపై బాంబులు వేయడం వల్ల అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని వెంటనే యుద్ధం ఆపాలని ప్రజలంతా యుద్ధాన్ని ఖండించాలని సిపిఐ పార్టీ ఆత్మకూరు మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడారు అంతేకాక ప్రపంచ ప్రజలకు యుద్ధం వల్ల ఆర్థికంగా తన భారం పడుతుందని అంతేగాక లక్షల కోట్లు నష్టం చవిచూడాల్సి వస్తుందని దీనివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని కావున యుద్ధోన్మాద చర్యలను అందరు కూడా ముక్తకంఠంతో పండించాలని పలువురు మాట్లాడుతూ ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శ్రీ నరసింహా శెట్టి శ్రీహరి మోష లింగన్న బాలకృష్ణ కాజా పీర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం: గౌస్ పాషా హెచ్చరిక.**



పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్: కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటంలో భాగంగా సోమవారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ పాషా మాట్లాడుతూ కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో, అనిశ్చిత పరిస్థితుల్లో సేవలందిస్తున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఈ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని కోరారు.ఇటీవల నిర్వహించిన సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు చెల్లించవలసిన ఇరవై తొమ్మిది రోజుల వేతనాన్ని ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఉద్యోగులు న్యాయమైన హక్కుల కోసం పోరాడినందుకు వేతనాలు నిలిపివేయడం తగదని, వెంటనే ఆ వేతనాలను విడుదల చేయాలని గౌస్ పాషా డిమాండ్ చేశారు. కనీస కాలపరిమితి వేతన విధానాన్ని అమలు చేసి ఆయా పోస్టులకు తగిన విధంగా వేతనాలను నిర్ణయించాలని, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని అన్నారు. ఈ ఉద్యోగులు విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి సరైన గుర్తింపు, భద్రత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని గౌస్ పాషా హెచ్చరించారు. ఈ నెల పదహారవ తేదీన నిర్వహించనున్న జిల్లా, డివిజన్ స్థాయి నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఇరవైవ తేదీన నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, మండల ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు రాజు, సువర్ణ, కోశాధికారి లక్ష్మీపతి, సీనియర్ నాయకులు రాంపాల్, సుదర్శన్, సమాచార వ్యవస్థ సమన్వయకర్త స్వామి, కేజీబీవీ ఇంచార్జి ప్రత్యేక అధికారి పరిమళ, ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులకు అనుకూల వ్యవసాయం పై రైతులకు శిక్షణ కార్యక్రమం



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ సమన్వయంతో రైతులకు వాతావరణ మార్పులకు అనుకూల వ్యవసాయం పై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులు పంటల మార్పిడి తక్కువ నీటితో సాగు పద్ధతులు భూసార పరిరక్షణ సేంద్రీయ ఎరువుల వినియోగం వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపిక వంటి పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. అలాగే వాతావరణ మార్పుల పరిస్థితుల్లో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబించడం చాలా అవసరమని వివరించారు. ఈ సందర్భంగా డివిజనల్ హార్టికల్చర్ అధికారి మహేశ్వరి మాట్లాడుతూ వ్యవసాయం మరియు ఉద్యానవనపంటల్లో డ్రిప్ స్ప్రింక్లర్ సేద్యపద్ధతులు అమలు చేయడం ద్వారా నీటి పొదుపు సాధ్యమవుతుందని అలాగే పంటల దిగుబడి నాణ్యతమెరుగుపడుతుందని రైతులకు వివరించారు. రైతులు సూక్ష్మ సేద్యం పద్ధతులను ఎక్కువగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఏఈఓ అనిత మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ జీవామృతం ఘన జీవామృతం వంటి ప్రకృతి ఆధారిత పద్ధతులను అనుసరించడం ద్వారా భూసారాన్ని పెంచి ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ లు అనిల్ కుమార్ హరిని గ్రామ సర్పంచ్ అంకు నారమ్మ ఉప సర్పంచ్ మీసాల పరశరాములు రైతులు పాల్గొన్నారు.

## వివాదాస్పద భూముల్లో అక్రమ నిర్మాణాలు ఆపాలి

**- మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు...**





**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని సర్వే నంబర్ 936, 941లలో ఉన్న క్రైస్తవ మతపరమైన ఆస్తుల్లో సాగుతున్న అక్రమ, అనధికారిక నిర్మాణాలపై మక్తల్ ఎంబి ప్రాపర్టీ కస్టోడియన్‌డచైర్మన్ రెవరెండ్ ఇ. ప్రసాద్, సంఘం సభ్యులు స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....హైదరాబాద్ - రాయచూర్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ అత్యంత విలువైన భూమిపై ప్రస్తుతం కోర్టులో వివాదాలు నడుస్తున్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతుండటం చట్ట విరుద్ధమని, ఈ భూమికి సంబంధించి హైకోర్టులో డబ్ల్యూపి నెం. 27553/2019, నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓఎస్ నెం. 87/2024 కేసులు విచారణలో ఉన్నాయి. టైటిల్ డిక్లరేషన్, భూమి స్వాధీనం కోరుతూ దాఖలైన ఈ కేసులు పెండింగ్‌లో ఉండగానే సూర్యనారాయణ గుప్తా, ఇతరులు అక్కడ వాణిజ్య సముదాయ నిర్మాణాలను వేగవంతం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేశ చట్టాలను, కోర్టు ఆదేశాలను ఏమాత్రం గౌరవించకుండా అక్రమంగా ముందుకు వెళ్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై 22 నవంబర్ 2025 అలాగే గత నెల 17 న మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినట్లు బాధితులు గుర్తుచేశారు.కోర్టు పరిధిలో ఉన్న భూముల్లో ఎటువంటి వాణిజ్య సముదాయాలకు అనుమతులు మంజూరు చేయవద్దని, ప్రస్తుతం జరుగుతున్న చట్టవిరుద్ధ పనులను తక్షణమే నిలిపివేయాలని వారు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. చట్టపరమైన వివాదాలు తేలే వరకు అధికారుల జోక్యం అవసరమని, మతపరమైన ఆస్తులను కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అనంతరం అక్రమనిర్మాణాలు చేపడుతున్న దగ్గర విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... సర్వే నంబర్ 936, 941లలో చేపడుతున్న అక్రమ నిర్మాణాల విషయం స్థానిక మున్సిపల్ కమీషనర్ కి తెలిసినా కూడా చర్యలు తీసుకోవడం లేదని, చట్ట పరంగా ఆ భూములలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కోర్టు ఆదేశాలను కమీషనర్ తుంగలో తొక్కి నిర్మాణాలకు సహకరిస్తున్నారని, ఇలాగే అధికారులు చూసి చూడకుండా వ్యవహరిస్తే రాష్ట్ర దళిత క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని, అలాగే కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని పై అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంబి సంఘం సభ్యులు జిజి పౌలు, జె ఎన్ . దేవదానం, బూషణము, జోసెఫ్, సత్యనందం, యేసుకుమార్, కీరవాణి రాజ్, కోండన్న, అబ్రాహాము, సుధాకర్, ప్రేమ్ రాజ్, క్లైమెంట్, పిలోమోన్, డేవిడ్ రాజ్, యోహాను తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
10 మార్చి 2026

## జిల్లా స్థాయి తైక్వాండోలో ఐజ విద్యార్థుల స్వర్ణ గర్జన





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో మాస్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో ఐజ మున్సిపాలిటీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఐజలోని బ్రైట్ స్టార్ హై స్కూల్లో కోచ్ నవదీప్ సాగర్ వద్ద శిక్షణ పొందుతున్న నందకిషోర్, దుర్గ భవాని, శంకర్, ప్రణీత, సంజన, స్నిగ్ధ, కార్తికేయన్, అఫాన్ ఈ పోటీల్లో గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. విజేతలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ ఆచారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆత్మరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) విద్యలు ఎంతో అవసరమని, శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ స్టార్ స్కూల్ హెడ్ మాస్టర్ ఎస్తేర్, కోచ్ నవదీప్ సాగర్ పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్



**గద్వాల సూర్య న్యూస్ :** గ్రీవెన్స్ డే సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ పరిశీలించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 అర్జీలను జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా అదనపు ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి వినతులను స్వీకరించి, సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి.



**కోయిలకొండ సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ శశికళ ప్రవీణ్ తెలిపారు. సోమవారం మండలంలో ఉన్న లింగల్చేడు గ్రామపంచాయతీలోని పరిసరాలను శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం జరిగిందని సర్పంచ్ తెలియజేశారు. అదేవిధంగా పల్లె ప్రకృతి , గ్రామంలో ఉన్న ప్రతి వీధి పరిశీలించడం జరిగిన తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామాలయం దగ్గర సిసి ఏర్పాటుకు పనులు ప్రారంభం



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రామాలయ ఆవరణలో కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డు మెంబర్లు సోమవారం సిసి ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. వనపర్తి నుంచి కోడేరుకు వచ్చే బస్సు గ్రామపంచాయతీ రహదారి నుంచి రామాలయం ముందుగా బస్సు వెళ్లేందుకుగాను సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. బస్సు రాకపోకలకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయడంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగవని బస్సు రాకపోకలకు అంతరాయం కలగకుండా సజావుగా బస్సు రాకపోకలు జరిగేందుకు సిసి రోడ్డు పనులు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఆది శరత్ బాబు, మిద్దె రామకృష్ణ, సొప్పరి సత్యనారాయణ, శ్రీను, వాల్మీకి నాయకుడు మద్దిలేటి, మిద్దె నాగేష్, ఆది శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో ఉత్సాహంగా 5కె రన్: ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం 5కె రన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, మున్సిపల్ కమిషనర్ సైదులు, వైస్ చైర్మన్ మాల నరసింహులు జెండా ఊపి ఈ పరుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ సైదులు మాట్లాడుతూ 5కె రన్ కేవలం పరుగు మాత్రమే కాదని, ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని నింపే ప్రయత్నమని వివరించారు. ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, కరాటే మాస్టర్లు, విద్యార్థులు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న జాయిన్ కలెక్టర్ దుర్గేష్ దంపతులు



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని జములమ్మ అమ్మవారిని సోమవారం కర్ణాటక రాష్ట్రం గదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ దుర్గేష్ దంపతులు జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు జాయిన్ కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి వారికి ఆలయ కమిటీ తరఫున శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ జములమ్మ తల్లి మా ఇంటి దేవత మా తాత ముత్తాతల నుండి కొలుస్తున్నాం, ప్రతి సంవత్సరంలో రెండు మూడు సార్లు జమ్ములమ్మ తల్లిని దర్శించుకుంటామన్నారు. అదేవిధంగా ఎంత పేరు ప్రత్యర్థులు ఉన్న దేవత ఈ తల్లిని కొలుచుకున్న వారికి కొంగు బంగారం అవుతుందన్నారు.

## ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారుదే

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్ లాల్, అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం లతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 44 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అందరూ పరిసరాల పరిశుభ్రత పై పనిచేయాలని సూచించారు. అంతేకాకుండా ఆయా కార్యాలయాల్లో ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ ఫైల్స్ ఏవైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలకు గోపాలపేట బుద్ధారం విద్యార్థుల ప్రతిభ



**గోపాలపేట సూర్య :** హైదరాబాద్ పట్టణంలోని పటాన్ చెరువు మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలో గోపాలపేట బుద్ధారం కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరాటే మాస్టర్ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు బుద్ధారం విద్యార్థులు స్ప్రింగ్ లో గోల్డ్ సిల్వర్ బ్రౌన్ మెడల్స్ సాధించారు గోపాల్పేట లో అండర్ టెన్ విభాగంలో హిమ వర్షిని సిల్వర్ మెడల్ విగ్నేష్ గోల్డ్ మెడల్ అండర్ 12 విభాగంలో కార్తికేయ కాశ్య పథకం జయకృష్ణ గోల్డ్ మెడల్ మనోజ్ గోల్డ్ మెడల్ బుద్ధారం విద్యార్థులు భాగంలో భవిష్ గోల్డ్ మెడల్ సామ్రాట్ గోల్డ్ మెడల్ సౌమ్యశ్రీ గోల్డ్ మెడల్ తేజ వర్ధన్ గోల్డ్ మెడల్ ఠాగూర్ సిల్వర్ మెడల్ మహన్వా సిల్వర్ మెడల్ గెలుపొందారు గెలుపొందిన విద్యార్థులకు జై నిఖిల్ యాదవ్ డిరాజు జశ్వంత్ పవన్ యాదవ్ వాసుదేవులు అభినందించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757